www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 10, ఆగస్టు 2025 | పేజీలు: 04




# అచ్చంపేటలో గువ్వల పరిస్థితి ఇకముందు తికమకేనా?

- బీఆర్ఎస్ పార్టీలో తనకంటూ ఒక క్యాడర్ ఉండేది..
- గువ్వల బాలరాజు పార్టీ ఫిరాయింపుపై చీకొడుతున్న నేతలు, కార్యకర్తలు
- బీఆర్ఎస్ కుటుంబం అంత ఒకవైపు
- బాలరాజు ఒక్కడే మరోవైపు..
- అచ్చంపేటలో రాజకీయ సమీకరణలు ఎలా ఉండబోతుందో..
- బిజెపి పార్టీలో చేరుతున్న గువ్వలకు అచ్చంపేటలో కలిసిచ్చేనా?

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,(నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 9:

అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో గువ్వల బాలరాజు తనకంటూ ఒక ప్రత్యేక క్యాడర్ను సంపాదించుకోవడం జరిగింది. గత నాలుగు ఐదు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలోకి వెళ్తున్నట్లు వెల్లడయింది. నేడు గువ్వల బిజెపి పార్టీలో చేరుతుండడం పట్ల అచ్చంపేట రాజకీయాల్లో మార్పు వస్తుందా అని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు. అచ్చంపేటలో ఇకముందు గువ్వల పరిస్థితి తికమకైనా అన్న ప్రశ్నార్థకంలో మిగిలింది. రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీ నుండి గువ్వల బాలరాజు ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అండదండలుగా ఉంటూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేశాడు. ఒక్కసారి ఓటమి చవిచూసిన వెంటనే పార్టీ మారడం వెనుక అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గువ్వల భవిష్యత్తుకు పునాదులు వేసిన బీఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో నేడు చేరుతుండడం పై అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఛ కొడుతున్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీకి దీటుగా బీఆర్ఎస్ పార్టీ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా ఉండడం చూస్తే రానున్న స్థానిక ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి దీటుగా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండడానికి పావులు కదుపుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబం ఒకవైపు ఉంటే.. బాలరాజు ఒక్కడే ఒకవైపు అన్నట్లుగా ఉందంటున్నారు అచ్చంపేట ప్రజానీకం. గువ్వల బాలరాజు బిఆర్ఎస్ ని వేడి బిజెపిలో చేరుతున్న వేళలో అచ్చంపేట నియోజకవర్గం కలిసిచ్చేనా అంటున్నారు. ఏదేమైనప్పటికీ అచ్చంపేట రాజకీయా సమీకరణలు మారనున్నట్లు హాట్ టాపిక్గా క్షేత్రస్థాయిలో వినిపిస్తున్నాయనీ చెప్పవచ్చు. ప్రస్తుతం అధికార పార్టీతో పాటు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలన్నీ స్థానిక ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెడుతుందని చెప్పవచ్చు. గువ్వల బాలరాజు పార్టీని వేయడం పట్ల మరో మూడు నాలుగు రోజుల్లో బీఆర్ఎస్ అగ్రనేతలు అచ్చంపేట వైపు ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు విశ్వాసం ద్వారా తెలుస్తుంది. గువ్వల బాలరాజు బిజెపి పార్టీలో చేరడం పట్ల ఆ పార్టీకి ఏమైనా బలం చేకూర్తుందా అని పలువురు చర్చించుకుంటున్నారు.







# రాఖీ పండుగ అనుబంధాల పండుగ

- సోదరభావానికి ప్రతీక
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

తొర్రూర్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 09:

రాఖీ పండుగ అనేది సోదరుడు-సోదరి అనుబంధాలను మరింత బలపరిచే అందమైన ఆచారం. ఇది పరస్పర ప్రేమ, రక్షణ, విశ్వాసాలకు ప్రతీక. ఈ బంధం సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుంది" అని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారికి బొట్టు పెట్టి, రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి, సలహాదారు ముగ్గురూ ఝాన్సి రాజేందర్ రెడ్డికి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, రాఖీ పండుగ అనుబంధాల పండుగగా, కుటుంబ బంధాలను బలపరిచే చిహ్నంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఝాన్సి రాజేందర్ రెడ్డి గారి భర్త డాక్టర్ రాజేందర్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు.



# ఘనంగా తీజ్ వేడుకలు

- గిరిజనుల ఏకతా, సంస్కృతి ప్రతిబింబం
- ధరావత్ చిరంజీవి

4

# ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం..

**రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం.**

**-వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి.**

**-సీఐ కృష్ణయ్య.**

**హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన ట్రాఫిక్ పోలీసులు.**







**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వనపర్తి సీఐ కృష్ణయ్య అన్నారు. శనివారం రక్షాబంధన్ సందర్భంగా వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు సీఐ, కృష్ణయ్య వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వాహనదారులకు మహిళా కానిస్టేబుళ్లు, ట్రాఫిక్ కానిస్టేబుళ్ళతో రాఖీలను కట్టి పువ్వులను స్వీట్లు పంచుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. హెల్మెట్ ఉపయోగం గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ , మహిళ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దళిత వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ది డబ్ల్యూ జేయు) జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 09**

మానుకోట జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలో దళిత జర్నలిస్టు ఐక్యవేదిక జిల్లా నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం గౌరవ ప్రధాన, ముఖ్య సలహాదారులు మైదం శ్రీనివాస్, ధర్మరపు శీను శుక్రవారం తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా కట్కూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా వెల్తూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల యాకాంబరం, జిన్నా లచ్చయ్య, తీగల ప్రేమ్ సాగర్, మిట్ట కడుపులో మహేందర్, సహాయ కార్యదర్శులు వల్లందాసు సుధీర్ కుమార్, అంబాల కుమార్, కోశాధికారిగా ఇరుకుల్ల కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు

లేతకుల గోపి , ఈసంపల్లి సాయికుమార్, మందవిక్రమ్, ఫ్రిడ్జ్, కార్యవర్గ సభ్యులుగా మాదాసు మహేష్, జల్లి శ్రావణ్ కుమార్ , మిడతపల్లి సురేందర్, పిడమర్తి ఉపేందర్, చింత వెంకన్న, మీడియా ఇన్చార్జి తక్కేలపల్లి శ్రీనివాస్లను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కట్కూరి ప్రసాద్ మాట్లాడుతూ. సంఘం అభివృద్ధికి, దళిత జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం వనపర్తి జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు ఆప్యాయతకు ప్రత్యేకగా ఒకరికొకరు రాఖీలు కట్టుకొని స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నీకు నేను రక్ష, నాకు నీవు రక్ష అనే భావనతో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## అన్నా చెల్లెలి బంధానికి బంగారు పట్టు రాఖీ పండుగ

**నేటి ఫోకస్ న్యూస్ హైదరాబాద్:**

రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ బీసీ జేఏసీ కోఆర్డినేషన్ చైర్మన్ సుదగాని శంకర్ గౌడ్‌కు ఆయన సోదరి నకిరేకంటి సరస్వతి రాఖీ కట్టి, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ %–% రాఖీ కేవలం పండుగ మాత్రమే కాదు, సోదర%–%సోదరీల మధ్య అపారమైన ప్రేమ, భరోసా, రక్షణకు ప్రతీక అని అన్నారు. సమాజంలో మహిళల గౌరవం, భద్రత కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన మందులు విక్రయించాలి





**-వనపర్తి రాజీవ్ చౌక్ లో మెడికల్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఔషధ నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా మెడికల్ షాపుల నిర్వాహకులు రోగులకు నాణ్యమైన మందులు విక్రయించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురారి బుద్ధారం ఆహ్వానం మేరకు శనివారం వనపర్తి రాజీవ్ చౌక్ లో గల ఉపాధ్యాయ సంఘం భవనం కాంప్లెక్స్ లో నూతన మెడికల్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ షాప్ కు వచ్చే రోగుల దగ్గర వైద్యులు రాసిన ప్రిస్క్రిప్షన్ బాగా చూసి సరైన మందులు ఇవ్వాలని సూచించారు. అనంతరం షాపు నిర్వాహకులు ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ఎల్ఎన్ రమేష్, న్యాయవాది రవికుమార్ బుద్ధారం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు అందజేసిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాజేశ్వరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరఫున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు చెక్కును అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు రాజేశ్వరి మాట్లాడుతూ గత పదేళ్ల %దీ=వా% పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్ను నాకు పిలిచి అందజేశారని

ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి 1 లక్ష రూపాయల బిల్లును ఎమ్మెల్యేనే స్వయంగా వచ్చి అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందని ఆమె ఎమ్మెల్యే మేఘారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో %జుఖుఎం% అధ్యక్షులు మురలీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఆగరం ప్రకాష్, రవి నాయక్, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, క్యామ రాజు, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**- స్థానిక ఎన్నికల్లో యువతకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తాం**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఆగస్టు 9



అచ్చంపేట పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ యువజన కాంగ్రెస్ ఎండను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు వంశీ కృష్ణ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదని కొనియాడారు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ దృష్టి, నిత్యం యువజన కాంగ్రెస్ పై ఉంటుందని తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలలో యువతకే అత్యధిక ప్రధాన ఇస్తానని తెలియజేస్తూ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేసే ఏ ఉద్యమానికైనా మరియు ఏ కార్యక్రమానికైనా యువజన కాంగ్రెస్ విభాగమే చురుకుగా పని చేస్తుందని ఈ కార్యక్రమం చేసిన యువజన కాంగ్రెస్ లేనిదే కార్యక్రమం ముందుకు వెళ్ళదని తెలియజేశారు పార్టీ కార్యక్రమాల కోసం కట్టుబడి పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని వారికి భవిష్యత్తులో మంచి పదవులు కూడా వచ్చే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ గ్రంధాలయ చైర్మన్ రాజేందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సభ్యులు ఛత్రునాయక్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, గౌరీ శంకర్ సుంకరి బాలరాజు గోపాల్ రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లు, కార్యదర్శులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు,కార్యదర్శులు, మరియు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## టిడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదగిరి నాయక్

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 09



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్(టి డబ్ల్యూ జేఏ) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లకావత్ యాదగిరి నాయక్ ఎన్నికయ్యారు. తాజాగా జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్ లో జరిగిన జిల్లా ద్వితీయ మహాసభలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భానోత్ వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్, రాష్ట్ర కోశాధికారి భీముడు నాయక్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకునిగా, గిరిజన సంఘం రాష్ట్ర నాయకునిగా పనిచేసినట్టు తెలిపారు. గత17 సంవత్సరాల నుండి జర్నలిస్టుగా పనిచేస్తున్నానని తెలిపారు. ట్రైబల్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని,హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





**- రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామ గ్రామాన పండుగ వాతావరణం...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్ (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 9:

జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు కన్నుల పండుగ నిర్వహించుకోవడం జరిగింది. ఈ రక్షాబంధన్ వేడుకల సందర్భంగా అన్ని గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. అచ్చంపేట నియోజకవర్గం లోని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మహిళలు పెద్ద ఎత్తున రాఖి కట్టడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి అక్క, చెల్లెలు తమ స్వగ్రామాలకు చేరుకొని అన్నయ్యలకు, తమ్ముళ్లకు రాఖీ కట్టి అనంతరం స్వీట్స్, కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అన్నా, చెల్లెలు అక్క, తమ్ముళ్ల ప్రతీకగా నిలిచే ఈ రాఖి పండుగ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించుకోవడం జరిగింది. ప్రతి ఇంట్లో ఆనందోత్సవాలు వెలువత్తాయి. రక్షాబంధన్ సందర్భంగా రాఖి షాపుల్లో సందడి నెలకొంది. సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ రాఖీ పండుగకు అక్క, చెల్లెలు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు దూరప్రాంతాల నుండి వచ్చి రాఖి కట్టడం జరిగింది. రాఖీ సంబరాలు ప్రతి ఊరు రా నిర్వహించుకున్నారు.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు

తొర్రూర్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 09

తొర్రూర్ పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో రాజేందర్ రెడ్డి ఆసుపత్రి పక్కన జరుగుతున్న ఒక కార్యక్రమానికి టెంట్ ఏర్పాటు చేస్తున్న సమయంలో దుర్ఘటన చోటుచేసుకుంది. మంగళపెల్లి గ్రామానికి చెందిన పెంటయ్య (60) అనుకోకుండా 11 కిలోవోల్ట్ విద్యుత్ తీగలను తాకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తొర్రూర్ 108 అంబులెన్స్ సిబ్బంది రఘు, నావీన్ స్పందించి బాధితుడిని ఎంజీఎం ఆసుపత్రి, వరంగల్‌కు తరలించారు. పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.



## రాఖీ తో బలమైన బంధయి- అన్నా చెల్లెలు ఆనందం

నేటి ఫోకస్ న్యూస్ ,నాచారం:

ఉప్పల్ నియోజకవర్గ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి నివాసంలో రాఖీ పండుగను ఆప్యాయంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాటిపల్లి రవీందర్ రెడ్డికి ఆయన సోదరి రాఖీ కట్టి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల జీవితాన్ని గడపాలని ఆశీర్వదించారు. అన్నయ్యగా రవీందర్ రెడ్డి తన సోదరి రక్షణ బాధ్యతను ఎల్లప్పుడూ నెరవేర్చుతానని హామీ ఇచ్చారు. సోదర%-%సోదరీల అనుబంధానికి చిహ్నమైన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 09



సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీపౌర్ణమి పండుగను పెద్దవంగర మండల వ్యాప్తంగా శనివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలోనూ ఆత్మీయ వాతావరణంలో అక్కాచెల్లెళ్లు అన్నదమ్ముల చేతులకు రాఖీ కట్టి, పరస్పరం బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నారు. సంప్రదాయానికి అనుగుణంగా స్వీట్లు పంచుకొని, పెద్దల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సోదరభావం, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు.

# ఘనంగా తీజ్ వేడుకలు



- గిరిజనుల ఏకతా, సంస్కృతి ప్రతిబింబం
- ధరావత్ చిరంజీవి

పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ ఓరుగంటి సైదులు)-ఆగస్టు 09:

గిరిజనుల సాంస్కృతిక ఆభరణంగా, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ వేడుకలు శనివారం పెద్దవంగర మండలంలోని కాండీయా తండలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ధరావత్ చిరంజీవి, ధరావత్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సమీప గ్రామాలు, తండాలు మాత్రమే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా బంధువులు, స్నేహితులు భారీగా తరలి వచ్చారు. వారి రాకతో కాండీయా తండ మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఉదయం ప్రారంభమైన తీజ్ సంబరాలు సాయంత్రం వరకు మాత్రమే కాకుండా, రాత్రి వేళల వరకు ఉత్సాహంగా కొనసాగాయి. రంగు రంగుల సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజన స్త్రీలు పల్లె జానపద గీతాలు ఆలపిస్తూ, డప్పు మోగిస్తూ తీజ్ పూజలు నిర్వహించగా, పురుషులు సాంప్రదాయ నృత్యాలు, క్రీడలతో సందడి చేశారు. స్థానిక వంటకాల సువాసనలు, సాంప్రదాయ పాటల మధురస్వరాలు, గిరిజన నృత్యాల ఉత్సాహం తండా అంతటా మార్మోగింది. ఈ సందర్భంలో గిరిజనుల ప్రత్యేక ఆభరణాలు, పూలతో అలంకరించిన ఊరేగింపులు, పూజా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ధరావత్ చిరంజీవి, రవి మాట్లాడుతూ.. "తీజ్ పండుగ గిరిజనుల ఆత్మీయత, ఏకతా, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. మన పెద్దలు అందించిన ఈ సంప్రదాయాన్ని తరతరాలకు అందించడం మన బాధ్యత. ఈ పండుగ కేవలం ఆనందం, ఉత్సవం మాత్రమే కాదు %-% మన సంస్కృతి, విలువల పరిరక్షణకు సంకేతం. భవిష్యత్తులో ఈ వేడుకను మరింత వైభవంగా నిర్వహించేలా కృషి చేస్తాం" అని అన్నారు.

## మన మూలాలు కాపాడుకోవాలి

- వారు ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారు
- ఆదివాసీ చరిత్రను రికార్డు చేయండి: సీతక్క

హైదరాబాద్, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు9:

విద్య ద్వారానే విముక్తి సాధ్యమవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరం, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీతక్క హాజరై మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల హక్కులు, అస్తిత్వం కోసం, ఆదివాసీలకు జరుగుతున్న మంచి చెడులను చర్చించుకునేందుకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఒక మంచి వేదిక మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి గొప్పతనం, మూలాలు, సంస్కృతి జీవన విధానాలను ఎప్పుడు మర్చిపోకుండా కాపాడుకోవాలి ఆమె సూచించారు. మన మూలాలు ఉంటే మనకు అస్తిత్వమని తెలిపారు. అందుకే మన మూలాలను కాపాడుకోవాలన్నారు.

## కేటీఆర్‌కు బండి సవాల్

- నా ఫోన్ సీఎం రేవంత్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు
- మావోయిస్టు సానుభూతిపరులు మా పేర్లు పోలీసులకు పంపారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు9:

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక మంది ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు కేంద్రమంత్రి సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ పై తడి బట్టలతో ప్రమాణం చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేయించాడని నాకు తెలుసు.. నా కుటుంబం మొత్తాన్ని తీసుకొచ్చి ప్రమాణం చేయిస్తా.. ఏ గుడికి రమ్మంటారో టైమ్, డేట్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, ఎస్ఐబీ దేనికోసం పని చేయాలి.. ఎస్ఐబీ అనేది మావోయిస్టుల కదలికలపై పని చేయాలి.. ప్రభాకర్ రావుని తీసుకొచ్చి ఎస్ఐబీలో పెట్టారని బండి సంజయ్ పేర్కొన్నారు ప్రభాకర్ రావు ఎవరని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రం అడిగితే.. ఎస్ఐబీ అని చెప్పకుండా ఐజీ అని తప్పుడు సమాచారం ఇచ్చిందని ఆరోపించారు. ఎస్ఐబీకి మావోయిస్టు సానుభూతిపరులుగా మా పేర్లు పోలీసులకు పంపారు.. ఆ జాబితాలో సీఎం రేవంత్ రెడ్డి పేరుతో పాటు నా పేరు కూడా ఉందని బండి



సంజయ్ అన్నారు. దీంతో హైకోర్టు జడ్జిలు, సినిమా నటులు, వ్యాపారవేత్తలు, చివరికి బీఆర్ఎస్ నేతల ఫోన్లు కూడా ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేశారని పేర్కొన్నారు. కాగా, ముంబై ఎన్నికల కోసం ఇక్కడి నుంచి డబ్బు పంపలేదా అని ప్రశ్నించారు. అన్ని డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయ్ అని అడిగారు. ఈ ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐతో విచారణ జరిపించాలి.. అప్పుడే సమగ్రమైన నివేదిక వస్తుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు.

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

హైదరాబాద్, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు9:

సోలార్ విద్యుత్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గ్రామ పంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటే రియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పా టు ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికా సం పథకం అ మలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో పాటు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబా ద్‌కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ ఒకే నమూనాలో నిర్మించినందున, సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు కు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని తెలిపారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాం ట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఇందుకు సంబం ధించిన భవనాల వివరాలు, అలాగే సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన ఇతర సమాచారం వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యా లయానికి పంపాలని సూచించారు.

## గేట్ వే ఆఫ్ హైదరాబాద్ నిర్మాణం

- హిమాయత్ సాగర్ దగ్గర ఓఆర్ఆర్ పై ప్రత్యేక డిజైన్
- ప్రపంచంలోనే ఎత్తైన ఐకానిక్ టవర్ నిర్మాణం
- తాగునీటి వరద నీటి నిర్వహణ కోసం పునరుజ్జీవ ప్రాజెక్టు
- ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటి సమర్థ వినియోగం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు9:

హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును బహుళ ప్రయోజనాలుంటేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు అదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులలకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారంగా హిమాయత్ సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్ పై గేట్ వే ఆఫ్ హైదరాబాద్ నిర్మించాలని సూచించారు. ఓఆర్ఆర్ కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి మరో వైపున బాపూ ఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని అందుకు తగిన విధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం సూచించారు. ఈ రెండు ప్రాజెక్టులకు చేరుకునేందుకు ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని గేట్ వే ఆఫ్ హైదరాబాద్ గా డిజైన్ చేయాలని కూడా చెప్పారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియా ను వరల్డ్ క్లాస్ జోన్ గా అందరినీ ఆకట్టుకునేలా డిజైన్



చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించి గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్ లా ఉండేలా ఏర్పాటు చేయాలని కూడా అన్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్ కు చేరుకునే కనెక్టివిటీ ఉండాలని సూచించారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తైన టవర్ గా ఉండాలని, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఎత్తును నిర్ణయించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కూడా అదేశించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు తాగు నీటితో పాటు వరద నీటి నిర్వహణకు వీలుగా ఉండాలని, వివిధ దేశాల్లో అమలులో ఉన్న ప్రాజెక్టుల నమూనాలు పరిశీలించాలని సీఎం సూచించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుండి తాగు నీటిని హైదరాబాద్ నగర అవసరాలకు సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్ గ్రౌండ్ లో భారీ వాటర్ స్టోరేజ్ సంప్ నిర్మించే సదుపాయాలు ఏర్పాటు చేసి, అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్ పోర్ట్ జరగాలని సూచించారు. గాంధీ సరోవర్ అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి వాటర్ ఫ్లో స్టడీస్ పక్కాగా చేపట్టాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఇవి పూర్తయ్యేందుకు పనుల వేగాన్ని పెంచి, రెండు నెలల్లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.